విశాఖ జైలు వివాదంపై డిఐజి సీరియస్

- వార్డర్ సస్పెన్షన్
- 37 మందిపై క్రమశిక్షణా చర్యలు

ప్రజాశక్తి - ఆరిలోవ (విశాఖపట్నం)

విశాఖ కేంద్రకారాగారంలో వార్డర్లు ధర్నా చేసిన ఘటనపై రాష్ట్ర జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్ సీరియస్ అయ్యారు. విధులకు హాజరు కాకుండా ధర్నాలో పాల్గొన్న 37 మంది జైలు వార్డర్లను వేరే జైళ్లకు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయంలో జైలు అధికారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వార్డర్ వాసుదేవరావును సస్పెండ్ చేశారు. ఖైదీల ఎదుట జైలు పర్యవేక్షణాధికారి మహేష్‌బాబు తమను దుస్తులు తొలగించి తనిఖీలు చేశారని, దీనిని అవమానంగా భావిస్తున్నామని చెప్పి వార్డర్లు జయకృష్ణ, శంభునాయుడు విధులకు హాజరు కాకుండా నిరసన తెలిపారు. వీరికి మద్దతుగా మరో 35 మంది వార్డర్లు, వారి కుటుంబ సభ్యులు జైలు గేటు వద్ద శనివారం రాత్రి నిరసనకు దిగారు. ఈ నేపథ్యంలో జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్ విశాఖ కేంద్ర కారాగారానికి చేరుకొని ఘటనపై విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల కేంద్రకారాగారంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ప్రక్షాళనలో భాగంగా కఠినంగా తనిఖీలు చేస్తున్నామన్నారు. అనుమానం వస్తే ఎవ్వరినైనా తనిఖీలు చేయవచ్చని తెలిపారు. దీన్ని వ్యతిరేకిస్తూ ధర్నా చేసిన వార్డర్లను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా వివిధ జైళ్లకు అటాచ్ చేస్తున్నట్టు తెలిపారు. కేంద్రకారాగారంలో ఖైదీల సంఖ్య పెరిగిందని, వీరిలో సుమారు 200 మందిని వేరే జైళ్లకు పంపేందుకు సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు.

అల్లూరి స్ఫూర్తితో పోరాటం సాగిస్తాం : టిఎన్‌టియుసి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

అల్లూరి స్ఫూర్తితో మరో పోరాటం సాగించి స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటామని టిఎన్‌టియుసి నాయకులు బొడ్డు పైడిరాజు స్పష్టంచేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 1417వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో పైడిరాజు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా జీతాలు లేక స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు అవస్థలు పడుతున్నారన్నారు. సంక్రాంతి దగ్గర పడడం, జీతాలు లేకపోవడంతో ఇళ్లల్లో ఎవరూ సంతోషంగా లేరన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను తక్షణమే సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల వేదిక రాజమహేంద్రవరం

- అభ్యుదయ, సాంఘిక పోరాటాల వారసత్వాన్ని కొనసాగించాలి
- సిపిఎం తూర్పుగోదావరి జిల్లా మహాసభలో మంతెన సీతారాం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

అభ్యుదయ, సాంఘిక ఉద్యమాల వేదిక రాజమహేంద్రవరమని, ఈ వారసత్వాన్ని కొనసాగించడానికి ప్రస్తుత నాయకత్వం కంకణబద్ధులు కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని రౌతు తాతాలు కల్యాణ మండపంలో రెండు రోజులపాటు జరిగిన మహాసభ ఆదివారంతో ముగిసింది. తొలుత సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్ సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జువ్వల రాంబాబు, పి.తులసి, బి.పవన్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సభనుద్దేశించి మంతెన సీతారాం మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలోనూ ఈ ప్రాంత ప్రత్యేకతను గుర్తు చేశారు. కమ్యూనిస్టుల నాయకత్వంలో నిర్వహించిన పోరాటాలు, సాధించిన విజయాలను ప్రస్తావించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యానికి, లౌకికతత్వానికి, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అవే విధానాలను అనుసరిస్తోందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కమ్యునిస్టులపైనే ఉందన్నారు. లాటిన్ అమెరికా దేశాల్లో కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఉన్నాయని, చైనా, శ్రీలంకలో కమ్యూనిస్టులు ప్రజారంజక పాలన అందిస్తున్నాయని తెలిపారు.

మహాసభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీతారాం

భద్రాచలం మాజీ ఎంపి మిడియం బాబూరావు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు ప్రణాళిక నిత్యనూతనమని అన్నారు. ప్రజా పోరాటాలకు కమ్యూనిస్టు ప్రణాళిక ఒక దిక్సూచి అని తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సుందరయ్య వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి సర్కారు అదాని, అంబానిలకు సహజ వనరులను కారుచౌకగా దోచిపెడుతోందన్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ప్రస్తుతం పాలకులు ప్రజలను మభ్యపెట్టి రాజకీయాలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన విజన్-2047 దీనిలో భాగమేననని తెలిపారు. ప్రజలను రాజకీయంగా స్థిరపర్చాలని, ఆ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ నివేదికను ప్రవేశపెట్టారు. సభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందరబాబు, కెఎస్‌వి.రామచంద్రరావు, వై.బేబిరాణి, పి.తులసి, బి.పవన్, ఎన్ రాజా, సీనియర్ నాయకులు ఎస్ఎస్ మూర్తి, పోలిన వెంకటేశ్వరరావు, టిఎస్.ప్రకాష్, ఐద్వా నాయకులు జరీనా, వెంకటలక్ష్మి, సిపిఎం నగర కార్యదర్శి కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శిగా టి.అరుణ్

జిల్లా కమిటీ సభ్యులుగా 12 మంది ఎన్నికయ్యారు. నూతన కార్యదర్శిగా టి.అరుణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా జువ్వల రాంబాబు, బి.పవన్, తులసి ఎన్నికయ్యారు.

రైతుల ఆత్మహత్యల నివారణకు చర్యలు

- కుటుంబాలకు రూ.20 లక్షల పరిహారం
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, పి ప్రభాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గానికి చెందిన రైతు కొమ్మర నాగేంద్ర కుటుంబం సామూహిక ఆత్మహత్యకు పాల్పడి మరణించిన ఘటన అందర్నీ కంటతడిపెట్టిస్తుందని తెలిపారు. అయినా అధికారంలో ఉన్న పార్టీని, ప్రభుత్వాన్ని కదిలించలేకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం, ఎం లింగాపురం గ్రామానికి చెందిన రైతు చిమ్మె నడిపి మారెన్న ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఆత్మహత్యలకు పాల్పడిన కుటుంబాలకు రాష్ట్రప్రభుత్వం రూ.20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒకమూల రైతులు, కౌలు రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యంగా మారిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతులకు రూ.2 లక్షల వరకు రుణాలను అన్ని రకాల బ్యాంకులు మాఫీ చేయాలని, పంటలకు మద్దతు ధరలు ప్రకటించి కచ్చితంగా అమలు చేయాలని కోరారు. పెరిగిన వ్యవసాయ పెట్టుబడులు తగ్గించేందుకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యంత్ర పరికరాల ధరలను అదుపు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు వ్యవసాయ పెట్టుబడుల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులపై ఆధారపడకుండా బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఉచిత పంటల బీమా అమలు చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు కరువు, తుపాను వంటి సందర్భాల్లో పంటల బీమా అమలు చేసేందుకు తక్షణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యల నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై రైతు సంఘాలు, రైతుల సమస్యలపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంఘాలతో రాష్ట్రప్రభుత్వం సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు. వీటిని ఆచరణలో పెట్టి రైతుల ఆత్మహత్యలను నివారించాలని డిమాండ్ చేశారు.

'అప్పా'కు కార్యరూపం

- స్థల సేకరణ పూర్తి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



రాష్ట్రంలో ఎట్టకేలకు ఎపి పోలీస్ అకాడమీ (అప్పా) కార్యరూపం దాల్చబోతోంది. ఇందుకు సంబంధించిన అడుగులు వేగవంతంగా పడుతున్నాయి. ఇందులో భాగంగా పోలీస్ అకాడమీకి శాశ్వత భవనాలు నిర్మించేందుకు వీలుగా స్థల సేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసింది. ఆక్టోపస్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణం కోసం ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం గొండపల్లి వద్ద 76 ఎకరాల భూమిని ఉన్నతాధికారులు కేటాయించారు. ఆయా భూములను ఈ నెల 26న డిజిపి ద్వారకా తిరుమలరావు సందర్శించారు. పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (గ్రేహౌండ్స్) నిర్మాణ ప్రతిపాదన కోసం విజయనగరం జిల్లా కొత్తవలస మండలం రెల్లి గ్రామంలో 498.23 ఎకరాల భూమిని సేకరించారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి శాశ్వత ప్రాతిపదికన పోలీస్ అకాడమీ లేకపోవడంతో అనంతపురం పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (పిటిసి)లో నూతనంగా ఎంపికైన ఎస్ఐ స్థాయి నుంచి ఆపై స్థాయి ఉద్యోగులకు శిక్షణ నిర్వహిస్తున్నారు. గ్రేహౌండ్స్‌కు శిక్షణ కేంద్రం లేకపోవడంతో విశాఖపట్నంలో తాత్కాలికంగా పోలీస్‌శాఖ నిర్వహిస్తోంది. రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో పోలీస్ అకాడమీలో నూతన అభ్యర్థులకు శిక్షణ ఇచ్చేవారు. అక్కడ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు తదనంతరం పోస్టింగ్‌లు ఇచ్చేవారు. రాష్ట్ర విభజనతో అప్పా తెలంగాణ రాష్ట్రానికి వెళ్లిపోయింది. దీంతో ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత పోలీస్ అకాడమీ లేకుండాపోయింది. తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయి పదేళ్లు పూర్తయినప్పటికీ రాష్ట్రంలో శాశ్వత పోలీస్ అకాడమీ ఏర్పాటుకు నోచుకోలేదు. ఇటువంటి పరిస్థితుల్లో పోలీస్‌లు ప్రత్యేకంగా శిక్షణ పొందేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అప్పా త్వరలో కార్యరూపం దాల్చబోతుండటం పట్ల పోలీసు వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ 2026 కల్లా అప్పాకు సంబంధించిన భవనాల నిర్మాణాలు పూర్తి చేసేలా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు సమాచారం. రాజధాని ప్రాంతం (సిఆర్‌డిఎ) పరిధిలో 2025 జనవరి 26న రిపబ్లిక్ డే (గణతంత్ర దినోత్సవం) జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే అంశాన్ని ఇటీవల జరిగిన పోలీస్ అమరవీరుల దినోత్సవం సభలో సిఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రస్తుతం ఆ దిశగా అడుగులు పడుతున్నాయి.

బల్క్ డ్రగ్ కంపెనీ వద్దు

- హోంమంత్రి ఎదుట ఫ్లకార్డులతో మత్స్యకారుల నిరసన

ప్రజాశక్తి -నక్కపల్లి (అనకాపల్లి జిల్లా)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఆదివారం హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటిస్తుండగా గ్రామానికి చెందిన మత్స్యకారులు బల్క్ డ్రగ్స్ కంపెనీ ఏర్పాటు చేయవద్దని ఫ్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. మంత్రి అనితతో మత్స్యకారులు మాట్లాడుతూ కాకినాడ ప్రాంతంలో వ్యతిరేకించిన బల్క్ డ్రగ్ కంపెనీని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయవద్దని, ఇక్కడ ఏర్పాటు చేస్తే సముద్రంపై ఆధారపడి జీవిస్తున్న తామంతా రోడ్డును పడతామని, తమ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మత్స్యకార యువకులతో మాట్లాడుతున్న హోం మంత్రి అనిత

ప్రజలకు ఆమోదమైన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై హోంమంత్రి అనిత స్పందిస్తూ ఇక్కడ ఏ పరిశ్రమలు రాబోతున్నాయో ఇంకా స్పష్టత లేదన్నారు. ఎపిఐఐసి సేకరించిన భూములలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా అధికారులు సిద్ధం చేయాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగానే అధికారులు ఆ పనులు చేస్తున్నారని తెలిపారు. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటుచేసే ముందు గ్రామసభలు, ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని స్పష్టం చేశారు. భూసేకరణకు సంబంధించి పరిహారం, ప్యాకేజీ సమస్యను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు ఎం మహేష్‌బాబు, ఎం భయ్యన్న, అంజి, కె కాళీరావు, జి సోమేశ్వరరావు, సిహెచ్ సోమేష్, కె భూలోక, ఎం అప్పలరాజు, ఎం బాపూజీ, సిహెచ్ రాజు, వి శ్రీను, చొక్కా గోపి, బి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

గొంతెండుతున్న మన్యం

- దరిచేరని కేంద్ర, రాష్ట్ర పథకాలు
- నత్తనడకన పనులు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రూ.వేల కోట్లు కేటాయిస్తున్నా... వేలాదిమంది సిబ్బంది ఉన్నా.. మన్యం గొంతెండుతోంది... గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి అంతంతమాత్రంగానే ఉంటోంది. ఓవైపు రహదారి సౌకర్యాలు లేక అనునిత్యం డోలీ కష్టాలు వెంటాడుతుండగా, మరోవైపు స్వచ్ఛమైన తాగునీటికి కూడా గిరిజనులు నోచుకోలేకపోతున్నారు. మంచినీటి కోసం కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలో అరకొర నిధులు కేటాయిస్తున్నప్పటికీ వాటిని కూడా సక్రమంగా ఖర్చు చేయలేకపోతున్నాయి. దీంతో అనేక గిరిజన గ్రామాల ప్రజలు ఇప్పటికే ఊట నీటికి, చెరువులు, వాగుల్లోని నీటికే పరిమితమవుతున్నారు. దీనివల్ల అనేక వ్యాధులు కూడా ప్రబలుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి.

ఈ ఏడాది రాష్ట్రంలోని 9,934 గిరిజన ప్రాంతాల్లో తాగునీటి కోసం రూ.1,290 కోట్లతో పనులు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. ఈ మొత్తం పనులను జల్‌జీవన్ మిషన్ ద్వారా చేయాలని ప్రతిపాదించారు. ఈ నిధులతో మొత్తం 12,838 పనులను గుర్తించి ప్రారంభించారు. వాటిని పూర్తి చేయడంలో మాత్రం ఆశించిన ఫలితాలు రావడం లేదు. ఇప్పటి వరకు 5,718 పనులను మాత్రమే పూర్తి చేసినట్లు అధికారులు చెబుతున్నారు. మరో 2,582 పనులు పలు స్థాయిల్లో ఉండగా, 4,538 పనులను ఇంకా ప్రారంభించనేలేదు. మొత్తమ్మీద 20 శాతం మాత్రమే పనులు జరిగాయి. మొత్తం నిధుల్లో రూ.218 కోట్లను మాత్రమే ఖర్చు చేయగలిగారు.

గిరిజన గ్రామాల్లో తాగునీటి కల్పన వివరాలు

గుర్తించిన గ్రామాలు	9,934
చేపట్టిన పనులు	12,838
పూర్తయినవి	5,718
కొనసాగుతున్నవి	2,582
ప్రారంభం కానివి	4,538
మొత్తం ఖర్చు అంచనా	రూ.1,290 కోట్లు
చేసిన ఖర్చు	రూ.218 కోట్లు

నీటి వనరుల గుర్తింపులో అలసత్వం

గిరిజన ప్రాంతాల్లో తాగునీటిని అందించేందుకు ముందుగా నీటి వనరులను గుర్తించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలో అలసత్వం, జాప్యం చోటుచేసుకుంటున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఉన్న వనరుల నుంచి నీటిని స్వచ్ఛంగా మార్చడం కూడా సక్రమంగా సాగడం లేదన్న భావన వ్యక్తమవుతోంది. పనులపై వారానికోసారి సమీక్ష చేయాలని గతంలోనే నిర్ణయించినప్పటికీ అది కూడా అమలు కావడం లేదని తెలుస్తోంది.

పెరిగిన కుటుంబ వ్యయాలు

- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తగ్గిన అంతరాలు
- హెచ్‌సిఇఎస్ సర్వే

న్యూఢిల్లీ : ప్రజల కుటుంబ వ్యయాలు పెరిగిపోయాయని ప్రభుత్వ సర్వేలు స్వయంగా చెబుతున్నాయి. ఈ ఏడాది ఆగస్టు 2023 నుండి జులై 2024 మధ్య కాలంలో తలసరి వ్యయం 3.5 శాతం పెరిగిందని కుటుంబాల వినిమయ వ్యయం సర్వే (హెచ్‌సిఇఎస్)లో తేలింది. కేంద్ర గణాంకాల మంత్రిత్వశాఖ వెల్లడించిన ఈ నివేదిక ప్రకారం.. ఇది పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగ అసమానతల తగ్గుదలని సూచిస్తుందని పేర్కొంది. హెచ్‌సిఇఎస్‌లో 2023 ఆగస్టు నుంచి.. 2024 జులై మధ్య దేశ వ్యాప్తంగా 2,61,953 మందిని సర్వే చేయగా.. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో 1,54,357 మందిని.. పట్టణ ప్రాంతాల్లో 1,07,596 మంది నుంచి ఈ వివరాలు సేకరించింది. సూక్ష్మ ఆర్థిక గణాంకాల ధోరణులను అంచనా వేయడానికి, పేదరిక స్థాయిలను అంచనా వేయడానికి, రిటైల్ ద్రవ్యోల్బణాన్ని కొలిచే వినియోగదారుల ధరల సూచి (సిపిఐ)ని రూపొందించడానికి కేంద్ర గణాంకాల శాఖ దీన్ని ఉపయోగించనుంది. 11 ఏళ్ల తర్వాత ఈ రిపోర్ట్‌ను తయారు చేసింది.



"2022-23 స్థాయి నుండి 2023-24లో పట్టణ, గ్రామీణ అంతరం మరింత తగ్గడంతో గ్రామీణ వినియోగంలో స్థిరమైన పెరుగుదల ఉంది. పట్టణ, గ్రామీణ ఖర్చుల మధ్య అంతరం తగ్గుతుంది." అని గణాంకాల మంత్రిత్వ శాఖ తెలిపింది. సగటు గ్రామీణ నెలవారీ తలసరి వ్యయం లేదా ఎంపిఇసి 2022-23 స్థాయిల కంటే 3.53 శాతం పెరిగి రూ.2,079కి చేరుకుంది. పట్టణ కుటుంబాల వ్యయం 3.48 శాతం పెరిగి రూ.6,996కి పెరిగింది. దేశంలో దక్షిణాది రాష్ట్రాలు అధిక తలసరి వినియోగ వ్యయంలో ముందున్నాయి. నెలవారీ గృహ వినియోగ వ్యయంలో కేరళ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. కేరళ రాష్ట్రంలో గ్రామీణ కుటుంబాలు నెలకు రూ.6,611 వ్యయం చేస్తున్నాయి. పట్టణ కుటుంబాలు రూ.7,834 ఖర్చు చేస్తున్నాయి. తమిళనాడు గ్రామీణ ప్రాంతాల కుటుంబాలు నెలకు రూ.5,872, పట్టణ ప్రాంతాల్లో రూ.8,325 చొప్పున వ్యయం నమోదైంది. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో రూ.5,675, పట్టణ ప్రాంతాల్లో రూ.9,131 చొప్పున ఖర్చు అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ కుటుంబాలు రూ.6,107, పట్టణ ప్రాంతాల్లో రూ.9,877 చొప్పున వ్యయం అవుతోంది. కర్ణాటకలోని గ్రామీణ ప్రాంతాల్లో రూ.5,068, పట్టణ ప్రాంతాల్లో రూ.8,169 చొప్పున వ్యయం అవుతోంది.

థర్డ్ పార్టీ కాంట్రాక్టు వ్యవస్థ రద్దు

- ఎపిపిటిడి అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆర్‌టిసిలో థర్డ్ పార్టీ కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మేనేజ్‌మెంటే డైరెక్టుగా జీతాలు చెల్లించాలని ఎపిపిటిడి అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. విజయవాడలోని లెనిన్ సెంటర్ రెవెన్యూ భవన్‌లో ఆదివారం ఆర్‌టిసి అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి మత్యాలరావు అధ్యక్షతన అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ.. సీనియారిటీ ప్రకారం ఆర్‌టిసి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రోత్సాహక ఇంక్రిమెంట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎపిఎస్‌ఆర్‌టిసిని 2020లో ప్రభుత్వంలో విలీనం చేశారని, ఆర్‌టిసిలో థర్డ్ పార్టీ కాంట్రాక్టు వ్యవస్థలో నియమిస్తూ దోపిడీకి గురవుతున్న సుమారు 8 వేలమంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఆప్కాస్ సంస్థలో చేర్చాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న స్కిల్డ్, సెమీ స్కిల్డ్, అన్‌స్కిల్డ్ ఉద్యోగులకు చెల్లించే జీతాలు ఆర్‌టిసిలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రెవెన్యూ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీతాలు పెంచి న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎపి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జెఎసి ఛైర్మన్ కె సుమన్, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్‌బాబు, ఎపి జెఎసి అమరావతి స్టేట్ మహిళా విభాగం సెక్రటరీ జనరల్ పొన్నూరు విజయలక్ష్మి, క్యాపిటల్ యూనిట్ ప్రధాన కార్యదర్శి మందపాటి శంకరరావు, ఆర్‌టిసి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి కుమార్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బుజ్జి, ఎ గజపతి పాల్గొన్నారు. వార్షికోత్సవం అనంతరం ఎపిపిటిడి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల 2025 టేబుల్ కేలండర్‌ను ఆవిష్కరించారు.

నూర్పిడి యంత్రం బోల్తా.. బాలుడు మృతి

ప్రజాశక్తి-బొబ్బిలి (విజయనగరం జిల్లా)

వరి నూర్పిడి యంత్రం బోల్తా పడి బాలుడు మృతి చెందిన ఘటన విజయనగరం జిల్లా బొబ్బిలి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. గున్నతోటవలస గ్రామానికి చెందిన సాలపు శంకర్, పొలమ్మ దంపతులు వ్యవసాయ కార్మికులు. గ్రామ సమీపంలోని మహారాణితోట ఎదురుగా ఉన్న పొలంలో ఆదివారం వరి నూర్పిడి పనులకు వెళ్లారు. వారి వెంట కుమారులు మణికంఠ (14), పార్థులను తీసుకువెళ్లారు.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
BAJAJ FINANCE
రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫ్ పూణే-అహ్మద్‌నగర్ రోడ్, విమాన్ నగర్, పూణే-411014
బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఈశ్వర టవర్స్, 22 11 11, 1ఎ అంతస్తు, మావులమ్మ టెంపుల్ దగ్గర, సెంటర్ యాక్సిస్ బ్యాంక్, భీమవరం-534201

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ సంతకందారులు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ఇందుమూలంగా దిగువ రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి వారుకి అడ్వాన్స్ ఆస్తిపై హోమ్ లోన్స్/లోన్ కొరకు వారి బకాయిలు అసగా అసలు మరియు అలాగే వడ్డీ మరియు ఇతరుల చార్జీలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినారు మరియు పర్యవసానంగా రుణాలు నాన్-పర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినది. దాని/ప్రకారం..వారి చివరగా తెలిసిన చిరునామాలకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) మరియు అందులోని రూల్స్ క్రింద వారికి డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి, అయితే డిమాండ్ నోటీసులు వారికి చేరకుండానే వెనుదిరిగినవి, కావున సదరు రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలకు వాటి గురించిన సమయానుసారంగా వారు పొందిన రుణ వసతుల వారి బాకీలను చెల్లించుటకు బహిరంగ ప్రకటన రూపంలో తెలియజేయబడుతున్నది.

రుణ ఖాతా నెం./ రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతల/హామీదారుల పేరు& చిరునామా	సెక్యూర్డు/తాకట్టుపెట్టిన స్థిరాస్తి/ ఎన్‌ఫోర్స్‌చేయబడు ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం
LAN: 519BLS0100988978 1) మెసర్స్ లక్ష్మి ఆర్పా ఫీడ్స్ మరియు ప్రోప్రర్, దీని యజ